రాజకీయాలకతీతంగా అభివృద్ధి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాట్లాడుతున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూరు, జనవరి 5 : రాజకీయాలకతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందా మని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. మండలంలోని తిప్డంపల్లి, ఆత్మ కూరు పట్టణాల్లో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలిం చారు. మున్సిపాలిటీ లో ఏర్పాటుచేసిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటితో గడువు ముగిసినా గ్రామాలు, మున్సిపాలిటీల్లో అర్జీలు ఇవ్వని వారు తర్వాత రోజు కూడా ఇవ్వవచ్చని అన్నారు. రేషన్‌కార్డులు లేనివారు ఆందోళన చెందా ల్సిన పనిలేదని వాటికి కూడా విడిగా ఇక్కడే దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆత్మకూరు అభివృద్ధికి, రెవెన్యూ డివిజన్ సాధనకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి నేతృత్వంలో మున్సిపల్ పాలకవర్గం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పరమేశ్, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి, గీత కార్మిక సంఘం అధ్యక్షుడు నాగరాజుగౌడ్, మాజీ సర్పంచ్ మొగిళి గంగాధర్‌గౌడ్, నాయకులు రవికుమార్‌యాదవ్, రహమతుల్లా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఖిల్లాఘణపురం, జనవరి 5: 6 గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని వన పర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మండలంలోని రోడ్డుమీదితండాలో శుక్రవారం ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డితో కలిసి సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన, గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవాలను నిర్వహించారు. అనంతరం తిరుమలాయపల్లి గ్రామంలో ప్రజాపాలనలో పాల్గొని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 60 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకట్రావు, పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్, రాళ్లకృష్ణయ్య, మాజీ ఎంపీపీ వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచ్ శాంతమ్మ, ఎంపీటీసీ ఉమేశ్, అధికారులు పాల్గొన్నారు.

వైద్య విజ్ఞాన సదస్సులో వనపర్తి ఎమ్మెల్యే

వనపర్తి, జనవరి 5 : జిల్లా కేంద్రంలోని ఎంబీబీ గార్డెన్‌లో తెలంగాణ ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వైద్య విజ్ఞాన సదస్సులో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ పరిధిలో వైద్య సేవలందించి, ప్రజల మన్నలు పొందాలన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం

స్వాములకు అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామన్న

ఆత్మకూరు, జనవరి 5: బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ నేతృత్వంలో అయ్యప్పస్వామి సన్నిధానంలో శుక్రవారం స్వాములకు నిర్వహించిన అన్నదానంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వాములకు భిక్ష వడ్డించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, పీఏసీసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ శ్రేణులు, గురుస్వాములు, మాలాధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

టీ-నేతన్న యాప్‌లో నమోదుకు గడువు పొడిగింపు

గద్వాల/ అమరచింత, జనవరి 5 : టీ-నేతన్న యాప్‌లో చేనేత కార్మికులు చేరేందుకు గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా చేనేత జౌళీశాఖ అధికారి గోవిం దయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. నేత వృత్తిపై ఆధారపడిన అర్హులైన చేనేత కార్మి కులు, అనుబంధ కార్మికుల వివరాలు సేకరించేందుకు చేనేత జౌళీశాఖ ద్వారా టీ-నేతన్న మొబైల్ యాప్ ప్రారంభించినట్లు చెప్పారు. ఈ యాప్‌లో వివరాలను నమోదు చేసుకుంటే రాష్ట్రప్రభుత్వం అందించే వివిధ పథకాలు పొందేందుకు అవకాశం ఉందన్నారు. అర్హులైన చేనేత, అనుబంధ కార్మికులు ఈ మొబైల్ యాప్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ యాప్‌పై సందేహాలు ఉంటే చేనేత జౌళీశాఖ అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

PLOT FOR SALE

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

దరఖాస్తులను డిజిటలైజేషన్ చేయాలి

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్
- డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ

డాటా ఎంట్రీపై సూచనలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, జనవరి 5 : ప్రజల నుంచి స్వీకరించిన అభయ హస్తం దరఖాస్తు ఫారాలను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదే శించారు. కలెక్టరేట్‌లో ఆన్‌లైన్ పోర్టల్‌లో డిజిటలైజేషన్ కోసం శుక్రవారం ఎంపికైన డాటా ఎంట్రీల శిక్షణ కార్యక్ర మంలో కలెక్టర్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాటా ఎంట్రీ ఆపరేటర్లు దర ఖాస్తు ఫారాలను ఆన్‌లైన్‌లో ఏవిధంగా నమోదు చేయాలి, నమోదు చేసేటప్పుడు ఎటువంటి సాంకేతిక సమస్యలు వస్తాయి. అనే విషయాలు ఒకటికి రెండుసార్లు మాస్టర్ ట్రైనర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. అనుమానం ఉంటే నివృత్తి చేసుకోవాలి తప్పా ఎటువంటి పరిస్థితుల్లో తప్పులు చేయొద్దని సూచించారు. ప్రతి డాటా ఎంట్రీ ఆప రేటర్‌కు ఒక ప్రత్యేకమైన యూజర్ ఐడీ ఇస్తామని, ఈ యూజర్ ఐడీ నుంచి మాత్రమే నమోదు చేయాల్సి ఉంటుం దన్నారు. దరఖాస్తులో ఏదైతే సంక్షేమ పథకాలు కావాలి అని టిక్ చేశారో అవి మాత్రమే చేయాలని ఎట్టి పరిస్థితుల్లో వ్యత్యాసం రావడానికి వీలు లేదన్నారు. దరఖాస్తు పూర్తి చేసిన తరువాత వచ్చే యూనిక్ నెంబర్‌ను దరఖాస్తుపై రాసి తన పేరు, మొబైల్ నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుంద న్నారు. ఏదైనా పొరపాట్లు జరిగితే డాటా ఎంట్రీ చేసిన ఆప రేటర్ మాత్రమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంద న్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ శుక్రవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభం కానున్నదని, జనవర్తి 3 లోగా వచ్చిన దరఖాస్తులు ముందుగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ నుంచి ఎన్ని దరఖాస్తులు తీసుకుంటారో అన్ని దరఖాస్తులు జాగ్రత్తగా డాటా ఎంట్రీ పూర్తి చేసిన అనంతరం తిరిగి అప్పగించాల్సి ఉంటుందన్నారు. డాటా ఎంట్రీ కోసం జిల్లాలో అందుబాటులో ఉన్న 500మందికి మాస్టర్ ట్రైనర్ శంకర్ ఫారాలను ఏ విధంగా డిజిటలైజేషన్ చేయాల్లో ఎల్‌ఈడీ ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. కార్య క్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతి రావు, జిల్లా అధికారులు, మాస్టర్ ట్రైనర్లు శం కర్, విజయ్ కుమార్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆన్‌లైన్‌పై శిక్షణ

మల్దకల్, జనవరి 5 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో కృష్ణయ్య అధ్యక్ష తన ప్రజాపాలనకు వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్లలో ఆన్‌లైన్ చేయడంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప్లికేషన్‌లో రాసిన వాటిని యథావిధిగా ఆన్‌లైన్ చేయాలని సూచించారు. చిన్న పొరపాట్లు జరిగినా ప్రజలు నష్టపోతారని, అందుకని నమోదు విషయంలో ఇబ్బందులు పడకుండా చూడాల న్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా డిజిటలైజేషన్ చేయాలి

- జోగులాంబ గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల, జనవరి 5 : జిల్లాలో స్వీకరించిన అభయ హస్తం దరఖాస్తులను ఎలాంటి తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రజాపాలన దరఖా స్తుల డాటా ఎంట్రీ విధివిధానాలపై డాటా ఎంట్రీ ఆపరేట ర్లకు మాస్టర్ ట్రైనర్లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్య క్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలనలో ప్రజలు దరఖాస్తులో సమాచారాన్నే కంప్యూటర్‌లో ఎంట్రీ చేయాలన్నారు. డాటా ఎంట్రీ కరెక్ట్‌గా చేయకపోతే లబ్ధిదా రులకు ప్రభుత్వ పథకాలూ అందవన్నారు. దరఖాస్తు దారుల సీరియల్ నెంబర్, యూనిక్‌ఐడీని దరఖాస్తులో రాసి ఎక్సెల్ సీటులో పొందుపర్చాలని, ప్రజాపాలన కార్య క్రమంలో దరఖాస్తుదారుల వివరాల నమోదులో ఆధార్ నెంబర్ పూర్తి వివరాలు కరెక్ట్‌గా ఎంట్రీ చేయాలన్నారు. 350మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు జిల్లాలో ఉన్నారని ఒక రోజుకు డేటా ఆపరేటర్లు ఎన్ని దరఖాస్తులు డిజిటలై జేషన్ చేయగలరో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రి యను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఎంపీడీవోలు,ఏపీ వోలకు సూచించారు. ప్రతి దరఖాస్తుకు మొబైల్ ఓటీపీ వస్తుందని మాస్టర్ ట్రైనర్లతో వాట్సాప్ గ్రూప్ చేసుకుని ఏవైనా సందేహాలు ఉంటే అడిగి తెలుసుకోవాలన్నారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో ఇప్పటి వరకు 1.5లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. డిజిటలైజే షన్ చేసిన దరఖాస్తులను 17వ తేదీ తర్వాత సంబంధిత శాఖల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాల న్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందిస్తున్న జోగులాంబ గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్

విద్యార్థినులను అభినందించిన కలెక్టర్

హైదరాబాద్‌లో జరిగే స్టేట్ యూత్ ఫెస్టివల్‌లో జోగు ళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలానికి చెందిన కేజీ బీవీ విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని మంచి ప్రతిభ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లోని శిల్పారామంలో జరిగే స్టేట్ యూత్ ఫెస్టివల్‌లో జిల్లా నుంచి 60మంది విద్యా ర్థులు పాల్గొంటున్న సందర్భంగా విద్యార్థినులు కలెక్టర్‌ను కలిశారు వారిని కలెక్టర్ అభినందించారు.

పెండింగ్ కేసులను పూర్తి చేయాలి

- జోగులాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

ఉండవెల్లి జనవరి 5: పోలీస్‌స్టేషన్‌లో నమోదైన గ్రేవ్, నాన్‌గ్రేవ్, సీడీఫైల్స్, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని జోగులాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్ సీఐ, ఎస్సైలను ఆదేశించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేష న్‌ను సీఐ రాజుతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, పోలీస్ సిబ్బంది నిర్వ హిస్తున్న విధులు, జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, బీటీ డ్యూటీ, విజిటింగ్ బుక్స్‌ను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావున పోలీస్ సిబ్బంది విధుల్లో 24గంటలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. 24గంటలపాటు గ్రామాల్లో గస్తీకాస్తూ, 100కు కాల్ వచ్చిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ప్రజలకు రక్షణ కల్పించాల న్నారు. రౌడీ షీటర్స్, పాతనేరస్థులపై బ్లూకోల్ట్స్ సిబ్బంది నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలుంటాయని ఎస్పీ హెచ్చరించారు.

రికార్డులను పరిశీలిస్తున్న జోగులాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

దరఖాస్తుల నమోదు పరిశీలన

అమరచింత, జనవరి 5 : ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియ మొదలైందని అదనపు కలెక్టర్ సంచిత్‌గం గ్వార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రజాపాలన ప్రత్యేక అధికారి స్వరన్‌సింగ్, తాసీల్దార్ షేక్‌చాంద్ పాషాతో కలిసి అమరచింత మున్సిపాలిటీ కార్యాలయం, తాసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును పరిశీలించారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌కుమార్, ఎంపీడీవో జ్యోతి, మున్సిపల్ ఖాజా, ఎంపీవో నర్సింహయ్య ఉన్నారు.

జీవవైవిధ్యంలో పక్షుల పాత్ర కీలకం

గద్వాలటౌన్, జనవరి 5 : జీవవైవిధ్యంలో పక్షుల పాత్ర ఎంతో కీలకమైందని ఎంఏఎల్‌డీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలందర్‌పాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ పక్షుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ పక్షులు అంతరించడం వల్ల జీవవైవిధ్యంలో అస మతుల్యత ఏర్పడుతుందన్నారు. మారుతున్న టెక్నాలజీ, రేడియేషన్ వల్ల పక్షుల సంతతి తగ్గుతుందన్నారు. అందుకు గానూ అడువుల విస్తరణ, విరివిగా మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, డాక్టర్ లవీనమంజుల, హరిబాబు, మనోజ్‌కుమార్, కరుణాకర్, నాగేందర్ పాల్గొన్నారు.

కార్గో కేంద్రం ప్రారంభం

వనపర్తి టౌన్, జనవరి 5 : జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో నూతనంగా నిర్మించిన కార్గో కేంద్రాన్ని ఉమ్మడి మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల రీజి నల్ అధికారి దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. వనపర్తి బస్టాండ్ ఆవరణంలో కార్గో సేవలు అందించేవారమని అక్కడ కేటాయించబడిన గది సేవల వినియోగానికి సరిపో కపోవడంతో నూతన కార్గో కేంద్ర భవనాన్ని నిర్మించి ప్రారంభించినట్లు తెలిపారు.

ప్రయాణికులకు అవగాహన..

జిల్లాకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వంటగ్యాస్ విని యోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కళాజాత బృందాలతో ఆడుతూ పాడుతూ వంట గ్యాస్‌ను ప్రజలు ఎలా వినియోగించుకోవాలి, ప్రమాదాలు జరిగినప్పుడు నివారణ చర్యలు తదితర అంశాలపై గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో డిపో మేనేజర్ వేణుగోపాల్, సహాయ మేనేజర్ దేవేందర్, కార్గో సిబ్బంది ఉన్నారు.

'ప్రజాపాలన'తో కాలయాపన

- వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

వనపర్తి, జనవరి 5 : ప్రజాపాలనలో అభయహస్తం దరఖాస్తుల పేరిట కాంగ్రెస్ కాలయాపన చేసే ప్రయత్నం చేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఆరోపిం చారు. శుక్రవారం ఆయా వార్డు కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రజాపాలన కార్యక్రమాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తులపై ప్రజలకు పలు అనుమానా లున్నాయని, వాటిని నివృత్తి బాధ్యత కలెక్టర్,రాష్ట్ర ప్రభు త్వానికి ఉందన్నారు. ఒక లబ్ధిదారునికి ఒకటే పథకం వరి స్తుందా,ఆరు గ్యారెంటీలు వర్తిస్తాయా అనే విషయంలో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారన్నారు. అలాగే గ్యారెంటీలకు ప్రధానంగా రేషన్‌కార్డు భూమికగా చేస్తు న్నారని, మొదటగా రేషన్ కార్డు దరఖాస్తులు తీసుకొని జారీ చేయకుండా అభయహస్తం పేరిట దరఖాస్తులు తీసుకొని కాలయాపన చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పుట్టపాకుల మహేశ్, ప్రజాపాలన అధికారులు తదితరులు పాల్గొ న్నారు.

కార్మికుల వేతనం పెంచాలి

వనపర్తి, జనవరి 5 : ప్రభుత్వ దవాఖానల్లో కాంట్రాక్ట్ వర్కర్లగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం ఆదేశించిన వేతనం అందించాలని కార్మికులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో అంబియన్స్ ఏజె న్సీలకు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్‌తో జిల్లా ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ నరేందర్‌కుమార్ కార్మికుల వేతనల పెంపుపై చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం ఏజెన్సీ వేతనాలు చెల్లించడం లేదని కొన్ని రోజులు కార్మికులు ఫిర్యాదులు చేశారు. దీని విషయంలో ఎవరినీ ఊపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం చర్చలో కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేశ్ మాట్లాడారు. చర్చల్లో ఏజెన్సీ నిర్వాహకులు సమస్యల పరి ష్కారానికి మూడు రోజుల సమయం కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ రంగారావు, ఆర్‌ఎంవోలు శివప్రసాద్, ప్రభాకర్, రవిశంకర్, బంగా రయ్య, కార్మికులు పాల్గొన్నారు.

పరీక్షలకు సిద్ధం చేయాలి

మల్దకల్, జనవరి 5 : మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ఇంటర్ విద్యాధికారి హృదయరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులతో మాట్లాడుతూ ఇంటర్ సిలబస్‌ను పూర్తి చేయాలని, ప్రతి రోజూ విద్యార్థులకు ముఖ్యమైన ప్రశ్నలతో పరీక్షలు నిర్వహించాలన్నారు. వెనుక బడిన విద్యార్థులు ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని సూచించారు. మంచి ఉత్తీర్ణతాశాతం ఉంటే వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాలకు విద్యార్థుల అడ్మిషన్లు పెరుగుతాయన్నారు. అనంతరం కళాశాల రికార్డులను పరి శీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్‌లింగం, ఏవో హరిలాల్ అధ్యాపకులు నర్సింహులు, రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, దేవసేనారెడ్డి, ఆంజనే యులు, తిమోతీ పాల్గొన్నారు.

తోడ్పాటునందించేందుకే రక్తదానం

వనపర్తి టౌన్/వనపర్తి రూరల్, జనవరి 5 : నలుగురికి సాయం, తోడ్పాటునందిచేందుకే రక్తదాన శిబిరం నిర్వ హించామని క్రీడాభిమానులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో వ్యాయామ ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని అభిమానులు, క్రీడాకారులు వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ముందుగా కేక్ కట్ చేసి రక్తదానం చేశారు. మొత్తం 40 మంది క్రీడాకారులు రక్తదానం చేసి తమ అభి మానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధి కారి సుధీర్‌కుమార్‌రెడ్డి, పీఈటీ మురళి, క్రీడాకారులు, వివిధ పార్టీల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, వంశీధర్‌రెడ్డి, రవి, వెంకట్, రాజశేఖర్, పాండు, వెంకటస్వామి, ప్రశాంత్, నవీన్, మహేశ్, ఆదిత్య ఉన్నారు.

ఈ-నాం పద్ధతితో మద్దతు ధర

మదనాపురం, జనవరి 5 : వేరుశనగకు ఈ-నాం పద్ధ తితో మద్దతు ధర కల్పిస్తున్నామని మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో శుక్ర వారం డైరెక్టర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మార్కెటింగ్ రంగంలో పూర్వం రెండో బొంబాయిగా పేరుగాంచిన మదనాపురం వ్యవసాయ మార్కెట్, రానురాను వన్నె తగ్గుతూ వచ్చిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ కేసీఆర్ నాయకత్వంలో మదనాపురం, మార్కెట్ యార్డు పూర్వ వైభవం సంతరించుకుందని, మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి సహకారంతో మార్కెట్ యార్డును అభివృద్ధి దిశగా నడిపించామని, మరింత అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. అనంతరం మార్కెట్‌కు వచ్చిన వేరు శనగను డైరెక్టర్లతో కలిసి పరిశీలించారు. వేరుశనగ మొదటి రకానికి రూ.8,119 వచ్చినట్లు తెలిపారు. కార్య క్రమంలో వైస్ చైర్మన్ యాదగిరి, డైరెక్టర్లు శ్రీకాంత్, సత్యంయాదవ్, భాస్కర్, భాగ్యలక్ష్మి, బాల్‌రాం, వెంక టన్న, జితేందర్‌రెడ్డి, పెంటన్న, సంజీవరెడ్డి, నాగరాజు, శ్రీను, సరోజ, సూపర్‌వైజర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వనపర్తి,జనవరి 5: పట్టణ కేంద్రానికి చెందిన బాలరాజు అస్వస్థతతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం రూ.5 వేల ఆర్థిక సాయం పంపగా బీఆర్‌ఎస్ నాయకుడు అశోక్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చెన్నరాములు, రమేశ్, సురేశ్, నాయీబ్రాహ్మణులు రమేశ్, మోహన్‌కుమార్, కృష్ణయ్య, ఆంజనేయులు, చంద్రకుమార్, సంపత్, మహేందర్, రఘు, భారత్, రామస్వామి పాల్గొన్నారు.

భక్తశ్రద్ధలతో ఆరాధనోత్సవాలు

వడ్డేపల్లి, జనవరి 5: శాంతినగర్‌లోని ఆదినారాయణ స్వామి ఆలయ ఆవరణంలోని ఈశ్వరీదేవి ఆలయంలో శుక్రవారం ఆరాధనోత్సవాలు నిర్వహించారు. ఉదయం కలశస్థాపన, పంచామృతాభిషేకం, ప్రభాతసేవ, గణపతి, వాస్తుపూజ, ప్రధాన కలశస్థాపన, యాగమండపశాల ప్రవేశం, కాలసర్పదోషహోమం, చండీహోమం నిర్వహిం చారు. చండీహోమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో భజనలు, చిన్నారుల కోలాటం నిర్వహించారు.

చండీహోమంలో పాల్గొన్న భక్తులు

విద్యార్థి ఆచూకీ లభ్యం

గద్వాల అర్బన్, జనవరి 5 : తల్లిదండ్రులు మందలిం చారని విద్యార్థి అలిగి ఇంట్లో నుంచి వెళ్లిపోయిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. రైల్వే హెడ్ కానిస్టే బుల్ రామకృష్ణ కథనం ప్రకారం జిల్లా కేంద్రానికి చెందిన హేమంత్ హైదరాబాద్‌లో చదువుతుండగా సరి గ్గా చద వడం లేదని తల్లిదండ్రులు అక్కడి స్కూల్ బంద్ చేసి జిల్లాకేంద్రంలోని విశ్వభారతి హైస్కూల్‌లో 8వ తరగ తిలో చేర్పించారు. తనకు ఇక్కడ చదవడం ఇష్టం లేక, హైదరాబాద్‌లోనే చదువుకుంటా అంటూ విద్యార్థి అలిగి గురువారం ఇంట్లో నుంచి స్కూల్ వెళ్తున్న అన్ని తల్లిదం డ్రులకు చెప్పి గద్వాల రైల్వే స్టేషన్‌లో రాయిచూర్ రైలు ఎక్కి వెళ్లిపోయాడు. కొంత సేపటికి విద్యార్థి తన తల్లికి ఫోన్ చేసి నేను హైదరాబాద్‌కు వెళ్తున్న ప్రస్తుతం జడ్చర్ల రైల్వే స్టేషన్ వద్ద ఉన్నానని సమాచారం అందించాడు. ఈ క్రమంలో తల్లిదండ్రుల సమాచారంతో రైల్వే పోలీసులు కర్నూల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే రైళ్లను తనిఖీ చేయగా విద్యార్థి కనిపించలేదు. సివిల్ పోలీసుల సహకారంతో విద్యార్థి ఫోన్ ట్రాప్ చేయగా కర్ణాటక ప్రాంతంలోని రాయిచూర్‌లో ఉన్నట్లు గుర్తించారు. రాయిచూర్ ఆర్‌పీ ఎఫ్ సిబ్బంది సహకారంతో విద్యార్థిని గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల, జనవరి 5 : రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వ ర్యంలో జోగులాంబ గద్వాల జిలాలో గ్రూప్స్-1, 2, 3-4 ఫౌండేషన్ కోర్సుల్లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ తెలిపారు. డిగ్రీ అర్హత కలిగిన జోగుళాంబగద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. యువతీ, యువకులు ఆన్ లైన్‌లో బీసీ స్టడీ వెబ్‌సైట్‌లో https::i//s tudycir-cle.cgg.gov.in/tsbc w/index.doలో ఈనెల 8 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల యొక్క వార్షిక ఆదాయం రూ.5లక్షలకు మించరాదన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎస్‌ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ మెమోల తోపాటు ప్రస్తుతం తీసుకున్న కుల, ఆదాయం, ఆధార్ లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అభ్య ర్థుల ఎంపిక రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధా రంగా ఉంటుందన్నారు. నిబంధనల ప్రకా రం స్టడీ మెటీ రియల్ అందిస్తామని చెప్పారు. ఇంతకు ముందు బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులు అర్హులు కాదన్నారు. వివరాలకు 08546-293022, 9908 560268 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

నాలుగు దుకాణాల్లో చోరీ

పెబ్బేరు, జనవరి 5: పెబ్బేరులో శుక్రవారం తెల్లవారు జామున నాలుగు దుకాణాల్లోకి దొంగలు చొరబడి అం దిన కాడికి దోచుకెళ్లారు. ఎస్సై జగదీశ్వర్ కథనం మేరకు బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న మార్కెట్ కాంప్లెక్స్‌లోని వెంక టేశ్వర కిరాణ స్టోర్‌లో రూ.2.50 లక్షలు నగదు, తులం బంగారు ఉంగరాలను ఎత్తుకెళ్లారు. అలాగే శ్రీరామ ట్రేడ ర్స్‌లో రూ.2లక్షలు నగదు, శ్రీరామ మెడికల్ షాపులో రూ.50 వేల నగదు, సాయి కిరాణంలో రూ.30 వేల నగదు, వస్తువులను షట్టర్లను పగలగొట్టి చోరీ చేసుకెళ్లి నట్లు ఎస్సై తెలిపారు. ఎస్పీ రక్షితామూర్తి, డీఎస్పీ ఆనం దరెడ్డి దుకాణాలను పరిశీలించారు.

మతసామరస్యానికి ప్రతీక మీరాసాహెబ్ దర్గా

అయిజ, జనవరి 5: మత సామరస్యానికి ప్రతీకగా మీరాసాహెబ్ దర్గా నిలుస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాలలో వెలిసిన మీరాసాహెబ్ దర్గా ఉర్సును పుర స్కరించుకొని శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో జరిగిన ఉర్సుకు గ్రామ ఆడబిడ్డలతోపాటు బంధువులు, చుట్టాలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తుపత్రాల భక్తులతో సందడి నెలకొన్నది. కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కిష్టాపురంలో ఉర్సు ఉత్సవాలు

అయిజ రూరల్, జనవరి 5: మండలంలోని కిష్టాపు రంలో వెలిసిన అల్లీసాహెబ్ తాత ఉర్సు వైభవంగా కొన సాగుతున్నది. శుక్రవారం ఉర్సు, రాత్రి 10గంటలకు తెనాలి వారితో ఉచిత సాంఘిక నాటక ప్రదర్శన పంచ మాంకములు నిర్వహించారు. శనివారం పొట్టేళ్ల పందెం పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.